RNI NO : TELTEL/2023/88524

మెదక్
# టుడే
దిన పత్రిక

ఏ పనైనా కష్టపడితే పూర్తవుతుంది. కలలుకంటూ కూర్చుంటే అణువంతైనా ముందుకు సాగదు

– భగవద్గీత

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 242
సోమవారం, ఆగస్టు 17, 2026, పేజీలు - 4 వెల : 2/-

## మేడారం వనదేవతల సమక్షంలో చేయూత
# పెన్షన్లకు శ్రీకారం

**ములుగు, ఆగస్టు 16:** మేడారం వనదేవతల సమక్షంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేయూత పెన్షన్లకు శ్రీకారం చుట్టారు. చేయూత పెన్షన్ల కొత్త లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. మేడారంలో సీఎం ఈరోజు (ఆదివారం) పర్యటించారు. సమ్మక్క-సారలవ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క-సారలమ్మకు నిలువెత్తు బంగారం సమర్పించారు. మేడారం అభివృద్ధి పనులను సీఎం పరిశీలించారు. గట్టమ్మ ఆలయం దగ్గర పంచాయతీరాజ్ శాఖ పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం మేడారం నుంచి సీఎం ములుగు, పరకాల వెళ్లారు. పరకాలలో రూ.443.42కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. ములుగులో రూ.868 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నూతన కలెక్టరేట్ భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు.మేడారం ఆలయాన్ని అభివృద్ధి చేశాం..కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు.16 ఎకరాల్లో రూ.63 కోట్లతో భవన సముదాయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఈ సందర్భంగా



సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. వనదేవతలను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ధ్వజమెత్తారు. ఆనాడు టీపీసీసీ అధ్యక్షుడిగా ములుగు నుంచే తాను పాదయాత్ర ప్రారంభించానని ప్రస్తావించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని తీరుస్తామని హామీ ఇచ్చామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక మేడారం ఆలయాన్ని అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. రామప్ప దేవాలయంతో సమానంగా మేడారం అభివృద్ధి చేశామని వెల్లడించారు. త్వరలోనే మల్లూరు నరసింహస్వామి ఆలయానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. జంపన్న వాగును కూడా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం
# మరో కీలక నిర్ణయం..



**హైదరాబాద్, ఆగస్టు 16 :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్‌ను రాష్ట్ర సర్కార్ కొత్తగా ఏర్పాటు చేసింది. ఆహార భద్రత, డ్రగ్స్ కంట్రోల్ విభాగాల విలీనానికి ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ కంట్రోల్ విభాగాలు ఇకపై ఏకీకృత పరిపాలన కింద పనిచేయనున్నాయి. ఆహారం, మందులు, కాస్మెటిక్స్‌పై లైసెన్సింగ్, తనిఖీలు, శాంప్లింగ్, పరీక్షలు, ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను ప్రభుత్వం మరింత పటిష్ఠం చేయనుంది.డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్, ఫుడ్ సేఫ్టీ, ఎన్‌ఫోర్స్‌మెంట్, లీగల్ ఁ ప్రాసిక్యూషన్, ల్యాబొరేటరీ, అడ్మినిస్ట్రేటివ్ విభాగాలు పనిచేయనున్నాయి. ఫుడ్ సేఫ్టీ, డ్రగ్స్ టెస్టింగ్ ల్యాబొరేటరీలను ఒకే ల్యాబొరేటరీ విభాగం కిందకు ప్రభుత్వం తీసుకురానుంది. అక్రమాలు, కల్తీపై నిఘా పెంచేందుకు ఇంటెలిజెన్స్, రిస్క్ ఆధారిత తనిఖీలను చేపట్టనుంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ కోసం పోలీసు సిబ్బందిని డీజీపీ కేటాయించనున్నారు. తొలిదశలో క్యూర్ ప్రాంతంలో ాూఖీజు కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి.క్యూర్ ప్రాంతంలో ఆహార వ్యాపారాలు, డ్రగ్స్ సంస్థలు అధికంగా ఉన్నందున ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది.

## కేసీఆర్ పాలనకు మీ పిల్లలే
# రిపోర్టు కార్డు ఇస్తున్నారు

### : బండి సంజయ్



**హైదరాబాద్, ఆగస్టు 16 :** బీఆర్ఎస్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్లు తెలంగాణను పాలించిందని... కానీ ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత, అకస్మాత్తుగా 'భారత్‌లో మంచి కాలేజీలు లేవు' అని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు? అని ప్రశ్నించారు. మంచి పాఠశాలలు, కాలేజీలు ఎందుకు ఏర్పాటు చేయలేక పోయారు? అని నిలదీశారు.విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎందుకొచ్చింది?: బండి సంజయ్‌ఈ మేరకు బండి సంజయ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కేసీఆర్ హయాంలో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎందుకు వచ్చింది? అని ప్రశ్నల వర్షం కురిపించారు. సరిపడా ఉపాధ్యాయులను ఎందుకు నియమించలేదు? అని నిలదీశారు.యూనివర్సిటీల్లో
ఖాళీ పోస్టులు ఎందుకు పేరుకుపోయేలా చేశారు? అని అడిగారు.

## హైదరాబాద్‌లో ఆటో రిక్షా ఎలక్ట్రిక్ మార్పిడి పథకం..
# రూ.1.5 లక్షల వరకు సబ్సిడీ

**హైదరాబాద్, ఆగస్టు 16 :**హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌లో అర్హత కలిగిన ప్రతి ఆటో యజమానికి సామాజిక వర్గాలతో సంబంధం లేకుండా రూ.1.50 లక్షల వరకు సబ్సిడీ అందిస్తామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ మార్పిడి పథకం 2026 కింద పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చనున్నట్లు చెప్పారు. యజమానులకు రెండు అవకాశాలు ఉంటాయని.. 123 ఆమోదిత కిట్‌తో పాత ఆటోను రెట్రోఫిట్ చేయడం లేదా పాత వాహనాన్ని అప్పగించి కొత్త ఎలక్ట్రిక్ ఆటో కొనుగోలు చేయడం ద్వారా సబ్సిడీ పొందవచ్చునని అన్నారు. హైదరాబాద్‌ను స్వచ్ఛమైన, పర్యావరణహిత ప్రజా రవాణా నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తీసుకొస్తున్న ఎలక్ట్రిక్ ఆటో మార్పిడి పథకంపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో సామాజిక వర్గాలతో సంబంధం లేకుండా అర్హత కలిగిన ప్రతి



ఆటో యజమానికి రూ.1.50 లక్షల వరకు సబ్సిడీ అందిస్తామని ఆయన వెల్లడించారు. అర్హత ప్రమాణాలు పూర్తి చేసే ప్రతి లబ్ధిదారుడికి సమానంగా పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు 'తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ మార్పిడి పథకం--2026'ను రూపొందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. నగరంలో వాయు, శబ్ద కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ప్రజా రవాణాను పర్యావరణహితంగా మార్చడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్--2047 లక్ష్యాలకు అనుగుణంగా దీర్ఘకాలిక రవాణా ప్రణాళికలో భాగంగా ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు.పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు ప్రభుత్వం సుమారు రూ.200 కోట్లతో ఈ పథకాన్ని అమలు చేయనుంది. ఇందుకు రాష్ట్ర కేబినెట్ ఇటీవల ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. పథకం ద్వారా పాత ఇంధన వాహనాల సంఖ్యను క్రమంగా తగ్గించి, నగర రవాణా వ్యవస్థలో ఎలక్ట్రిక్ ఆటోల వాటాను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఎలక్ట్రిక్ ఆటోగా మారాలనుకునే అర్హత కలిగిన యజమానులకు ప్రభుత్వం రెండు ఆప్షన్లు కల్పించనుంది. మొదటి అవకాశంలో ప్రస్తుతం వినియోగిస్తున్న పెట్రోల్ లేదా రెట్రోఫిట్ చేసుకోవచ్చు.

## మోదీ ఫొటో పెట్టాలంటే సన్నబియ్యం
# డబ్బులివ్వండి

### : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 16 :**రాష్ట్ర ప్రభుత్వంజారీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పై ప్రధాని నరేంద్ర మోదీ చిత్రాన్ని ముద్రించాలన్న డిమాండ్‌పై తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. సన్న బియ్యం పథకానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు సమకూరిస్తేనే కార్డులపై ప్రధాని ఫొటోను ముద్రించే అంశాన్ని పరిశీలిస్తామని ఆయన స్పష్టం చేశారు.పేదల ఆకలి తీర్చే ఈ పథకం విషయంలో అనవసర వివాదాలు సృష్టించవద్దని ఆయన హితవుపలికారు.



సూర్యాపేటలో నిన్న మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. రేషన్ బియ్యం పంపిణీపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేసేందుకు రూ.14.9 కోట్లు ఖర్చు చేస్తోందని, అయితే కేంద్రం నుంచి కేవలం దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా అవుతున్నాయని ఆయన తెలిపారు. కొందరు తగినంత ఆర్థిక సహకారం అందించకుండానే రేషన్ బియ్యం పంపిణీపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వంపట్ల ఉన్న గౌరవంతో, ప్రొటోకాల్‌కు అనుగుణంగా ఇప్పటికే రేషన్ దుకాణాల్లో ప్రధాని ఫొటోను ప్రదర్శిస్తున్నామని ఉత్తమ్‌కుమార్ రెడ్డి గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన చిత్రాలను కార్డులపై ముద్రించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన ఈ సందర్భంగా స్పష్టంచేశారు.

## రాహుల్ గాంధీ ఆస్తుల వివాదం సుప్రీంకోర్టుకు..
### అలహాబాద్ హైకోర్టు ఆదేశాలపై సవాల్..



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సంబంధించిన ఆస్తుల వివాదం ఇప్పుడు సుప్రీంకోర్టుకు చేరింది. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలను పరిశీలించాలంటూ సీబీఐకి అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు రాహుల్ గాంధీ ఆదాయ వనరులకు మించి ఆస్తులు కలిగి ఉన్నార బీజేపీ కార్యకర్త విఘ్నేశ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఆరోపణలపై సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణ చేయాలని అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. సీబీఐ దర్యాప్తు పురోగతిపై అసంతృప్తి వ్యక్తం చేసింది. తనిఖీ ప్రగతిపై తాజా అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఈడీ కూడా చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేసింది. జులై 20న హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు రాహుల్ గాంధీ సుప్రీంకోర్టులో మరో పిటిషన్ కూడా దాఖలు చేశారు . ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టులో ఉన్న ఈ వ్యవహారాన్ని ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని కూడా ఆయన కోరారు. రాహుల్ గాంధీ దాఖలు చేసిన ఈ పిటిషన్లను ఆగస్టు 17న సుప్రీంకోర్టు విచారించే అవకాశం ఉంది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చి, వి. మోహనాలతో కూడిన ధర్మాసనం ఈ వ్యవహారాన్ని పరిశీలించనుంది.

## అమెరికాలో భారీగా పెరిగిన గ్యాస్ ధరలు..
# చెల్లించాల్సిందేనన్న ట్రంప్..



**అమెరికా:** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు ఏమాత్రం తగ్గడం లేదు. ఇరాన్– అమెరికా మధ్య యుద్ధ వాతావరణం కొనసాగుతోంది. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హోర్ముజ్ జలసంధిపై పట్టు కోసం ఇరాన్.. అమెరికా పరస్పర దాడులు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా ప్రజల్ని పిడుగులాంటి వార్త ఇప్పుడు భయపెడుతోంది.హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ తో ప్రతిష్టంభన కారణంగా అమెరికాలో గ్యాస్ ధరలు భారీగా పెరిగినట్లు అక్కడి అధికారులు తెలిపారు. అయితే పెరిగిన ధరలను అమెరికన్ ప్రజలు అంగీకరించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తేల్చి చెప్పారు. అమెరికాలో గ్యాస్ ధరలు గాలన్ కు 4.08 డాలర్ల చొప్పున పెరిగాయి. హోర్ముజ్ జలసంధిలో ప్రతిష్టంభన కొనసాగుతున్న కారణంగానే ఈ ధరలు పెరిగినట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ విషయంలో నేను క్షమించమని కోరడం లేదని.. నేను సరైన నిర్ణయం తీసుకున్నాననే అనుకుంటున్నా.. మనం ఇది భరించాలి.. అని ట్రంప్ స్పష్టం చేశారు. న్యూయార్క్ లోని గార్డెన్ సిటీలో నిర్వహించిన పొలిటికల్ ర్యాలీలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఇరాన్ తో యుద్ధం కారణంగా గ్యాస్ ధరలు పెరుగుతాయని.. ఆ ధరలను భరించేందుకు అమెరికన్ ప్రజలు సిద్ధంగా ఉండాలని ట్రంప్ పేర్కొన్నారు.

# మరో హామీ అమలుకు కూటమి ప్రభుత్వం సిద్ధం

**అమరావతి :** ఏపీ అసెంబ్లీ సమావేశాల వేళ సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. రేపు (సోమవారం) ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల వేదికగా కీలక బిల్లుల ఆమోదం కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో ప్రధాన హామీ అమలుకు సిద్ధం అవుతోంది. ఇప్పటికే ఈ మేరకు చర్చలు జరిగాయి. దీంతో... ఈ అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా మారనున్నాం ఐ.ఏపీ అసెంబ్లీ సమావేశాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు (సోమవారం) సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సమావేశాలకు సంబంధించిన ఏర్పాట్లపై శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇటీవల ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లతో పాటు సభ సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



ఈ సమావేశాలకు దూరంగా ఉండాలని వైసీపీ ఎమ్మెల్యేలు నిర్ణయించారు. మండలికి మాత్రం పార్టీ ఎమ్మెల్సీలు హాజరు కానున్నారు. ఇదే సమావేశాల వేదికగా ప్రభుత్వం కీలక నిర్ణయాలకు సిద్ధం అవుతోంది. శాసన మండలిలో డీఎస్సీ–2025 ఉపాధ్యాయ నియామకాల్లో చోటుచేసుకున్నాయంటున్న అక్రమాలు, ఔట్‌సోర్సింగ్ నియామకాల స్కామ్‌లు, ఇతర ప్రజా సమస్యలపై సభలో తీవ్రంగా నిలదీయాలని జగన్ తమ శాసన సభ్యులను ఆదేశించారు. ఈ అంశాలపై చర్చకు పట్టుబట్టాలని దిశా నిర్దేశం చేశారు.ఇక, ఇటు ప్రభుత్వం ఈ సమావేశాల్లో కీలక బిల్లులను ప్రవేశపెట్టనుంది. బీసీ రిజర్వేషన్లు, బీసీ రక్షణ చట్టం ప్రవేశ పెట్టేందుకు కసరత్తు చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ హామీ దిశగా ప్రభుత్వం ఏర్పటు చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. దీని పైన అధ్యయనం చేస్తున్న ప్రభుత్వం.. ఈ నెల 18న జరిగే కేబినెట్ భేటీలో నిర్ణయం తీసు కొనే అవకాశం ఉంది. రిజర్వేషన్ల అమలు పైన అసెంబ్లీ వేదికగా బిల్లు లేదా తీర్మానం డిసైడ్ అయ్యారు.

# మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు: అమీన్‌పూర్‌లో ఘనంగా రక్తదాన శిబిరం.. 300 మందికి పైగా స్వచ్ఛంద విరాళం

**అమీన్‌పూర్, ఆగస్టు 16:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

పద్మభూషణ్, పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో మానవతా దృక్పథంతో కూడిన సేవా కార్యక్రమాలు మిన్నంటాయి. తెలంగాణ బెస్ట్ జోన్ యూత్ ఫోర్స్ కన్వీనర్ దంగేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో సత్య స్పోర్ట్స్ అకాడమీలో ఈ మెగా రక్తదాన శిబిరాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి అభిమానులు, యువత నుంచి విశేష స్పందన లభించింది. ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సుమారు 300 మందికి పైగా రక్తదానం చేశారు. రక్తదాతలను అభినందించిన ప్రముఖులు

ఈ రక్తదాన శిబిరానికి విచ్చేసిన పలువురు ప్రముఖులు రక్తదాతలను అభినందించడమే కాకుండా, నిర్వాహకుల సేవా భావాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ.. "ప్రాణాపాయంలో ఉన్న రోగులకు రక్తం అందించడం కంటే గొప్ప సేవ మరొకటి లేదు. ఈ వయసులోనూ, తన సినిమాల ద్వారానే కాకుండా సమాజ సేవల ద్వారా కోట్లాది మంది హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో ఇలాంటి బృహత్తర కార్యక్రమం చేపట్టిన దంగేటి సత్యనారాయణ అభినందనీయులు," అని పేర్కొన్నారు. శేర్లింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. "చిరంజీవి గారు జన్మదిన వేడుకలను కేవలం వేడుకల్లా కాకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా వారోత్స వాలుగా మలచడం అభినందనీయం. ఇంతటి చక్కటి రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన సత్యనారాయణ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా కోరుకుంటున్నాను," అని తెలిపారు. మహిళా కమిషనర్ మెంబర్ శశికళ యాదవ్ రెడ్డి మాట్లాడుతూ.. "రక్తదానం ప్రాణదానంతో సమానం. యువతను సరైన మార్గంలో నడిపిస్తూ, ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న యూత్ ఫోర్స్ నిర్వాహకుల కృషి ప్రశంసనీయం. రక్తదానం చేసిన ప్రతి ఒక్క అభినందనీయుడు నిజమైన హీరో," అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులతో పాటు మాజీ కౌన్సిలర్ బాశేటి కృష్ణ, ప్రీతం, శ్రీకాంత్ తదితరులు పాల్గొని రక్తదాతలకు సర్టిఫికెట్లు అందించి అభినందనలు తెలిపారు.





# 18న, రాజపేటలో సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ



**రాజాపేట ఆగస్టు 16**

ఈనెల 18వ, తేదీ మంగళవారం రాజపేట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గౌడ్ 37వ జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాజపేట మండల గౌడ సంఘం గ్రామ గౌడ సంఘం సభ్యులు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తొలి బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రలో కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు కూడా తెలిసే విధంగా తమ వంతు బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లు చెప్పారు. అదే స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం కొరకు దామాషా ప్రకారం విద్యా ఉద్యోగము ఆకలి అంటరానితనం దోపిడీ లేని సమాజం కోసం నడుం బిగించడమే సర్దార్ సర్వాయి పాపన్నకు మనమిచ్చే నివాళి అన్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా మండల నాయకులు పాల్గొంటున్నట్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్, రేణికుంట పి. ఎ. సి.ఎస్ చైర్మన్ కేజీ కే ఎస్ రాష్ట్ర సభ్యులు నమిల మహేందర్ గౌడ్, కేజీ కేఎస్ మండల కార్యదర్శి బత్తిని సత్యనారాయణ గౌడ్, కేజీ కేఎస్ ఉపాధ్యక్షులు భీమగాని గోపాల్ గౌడ్, కేజీ కే స్ రాష్ట్ర నాయకులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, నమిలే కేదార్ గౌడ్ లు పాల్గొన్నారు.

# ప్రశంసా పత్రం అందుకున్న మేక వెంకటేశ్వర రెడ్డి



**రాజాపేట ఆగస్టు16**

మండలంలోని నెమిల గ్రామానికి చెందిన మేక వెంకటేశ్వర రెడ్డి అరుదైన గుర్తింపు సాధించాడు. 23 సంవత్సరాలలో 117 సార్లు రక్తదానం చేసినందుకు గాను 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిల చేతుల మీదుగా ప్రశంసా పత్రము అందుకున్నారు. దీంతో పలువురు అభినందించారు.

# ఇస్క బావి లో ఘనంగా విగ్రహ ప్రతిష్ట: ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్!





**అమీన్ పూర్, ఆగస్టు 16:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ జీహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని ఇస్క బావి శ్రీ పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, నాగదేవత మరియు శివలింగ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గత మూడు రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ పవిత్ర కార్యక్రమం ముగింపు వేడుకలకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరియు అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి నిర్వాహక బాధ్యతలు చేపట్టిన 14వ వార్డు మాజీ కౌన్సిలర్ ఏనుగు కవిత శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు. వేడుకల్లో భాగంగా మాజీ కౌన్సిలర్ ఏనుగు కవిత శ్రీనివాస్ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని అలాగే అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ని శాలువాలతో సత్కరించి, తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఏనుగు కవిత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... "ఈ పోచమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగిందంటే, మా కాలనీవాసులు, గ్రామస్తులందరం కలిసికట్టుగా ఉండి అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసుకోవడమే కారణం. అలాగే, ఇక్కడ విచ్చేసిన ఎమ్మెల్యే కి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ కి, మాజీ కౌన్సిలర్స్ గ్రామ పెద్దలకు, కాలనీవాసులకు, మహిళ భక్తులకు మరియు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో 800 నుంచి 1,000 మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి ఆశీస్సులు, అలాగే వినాయకుడు, సుబ్రహ్మణ్య స్వామి, శివుడు, నాగదేవత దివ్య ఆశీర్వాదం అందరిపై ఉండి, అందరూ సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి భక్తి కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని, ఇస్క బావి ప్రాంతంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరియడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో స్థానిక భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయప్రాంగణం భక్తజనంతో, శివనామస్మరణతో మార్మోగింది.

# నేటి నుండి మండలంలో ప్రజావాణి

**- వివిధ శాఖ అధికారులు హాజరు కావాలి**
**- నోడల్ అధికారి ఎంపీడీవో శ్రీనివాసులు**

**నర్వ ఆగస్టు 16**

ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మండల స్థాయిలో సోమవారం నుండి ప్రారంభమవుతున్నట్లు నోడల్ అధికారి ఎంపీడీవో శ్రీనివాసులు వివరించారు మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అర్జిదారుల దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు మండల స్థాయిలోని వివిధ శాఖ అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని ఎంపీడీవో శ్రీనివాసులు తెలియజేశారు దరఖాస్తుదారుడు దరఖాస్తు కాగితంతో పాటు జిరాక్స్ ను వెంట తెచ్చుకోవాలని కోరారు ప్రతి దరఖాస్తును నమోదు చేసుకొని పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఎంపీడీవో తెలియచేశారు.



# ఉస్మాన్ నగర్‌లో వైభవంగా గాలి పోచమ్మ ఫలహారం బండి ఊరేగింపు

**- ఘనంగా జరిగిన అమ్మవారి వేడుకలు.. తరలివచ్చిన భక్తులు**
**- పర్వ శ్యామ్ రావ్ ఆతిథ్యంలో అట్టహాసంగా ఉత్సవాలు**






**రామచంద్రపురం, ఆగస్టు 16:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రపురం పరిధిలోని తెల్లాపూర్ డివిజన్ ఉస్మాన్ నగర్‌లో గాలి పోచమ్మ అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు పర్వ శ్యామ్ రావ్ ఆతిథ్యంలో జరిగిన ఈ వేడుకలకు స్థానిక ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కళాకారుల విన్యాసాలు.. లివిశేష ఆకర్షణ: డప్పు చప్పుళ్లు, జోరుగా సాగిన పోతురాజుల విన్యాసాలు, వివిధ దేవతామూర్తుల వేషధారణలో కళాకారులు ప్రదర్శించిన ఆటపాటలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇలవేల్పుగా గాలి పోచమ్మ: ఈ సందర్భంగా పర్వ శ్యామ్ రావ్ మాట్లాడుతూ.. సుమారు 70 సంవత్సరాల క్రితం గ్రామ పెద్దలు ఒక చెట్టు కింద గాలి పోచమ్మ అమ్మవారిని ప్రతిష్ఠించారని గుర్తుచేశారు. ఉస్మాన్ నగర్ గ్రామస్థుల ఇలవేల్పుగా, కొంగుబంగారంగా ప్రసిద్ధి చెందిన అమ్మవారు.. కోరిన కోరికలు తీర్చే దైవంగా భక్తుల విశ్వాసాన్ని పొందారని కొ ని య ా డా ర ు . కొ న సా గ ు త ు న్న సంప్రదాయం:గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని, తాను ఉన్నంత కాలం ఈ వేడుకలను మరింత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఉత్సవాలకు విచ్చేసిన భక్తులందరికీ ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్తులు, భక్తుల సహకారంతో ప్రతి ఏటా ఈ వేడుకలను మరింత ఘనంగా జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కల్పన రామ్ మోహన్ రెడ్డి, కల్పన శ్రీనివాస్, రామేశ్వర్ రావు, మాజీ ఉపసర్పంచ్ కావాలి రాములు, మాజీ వార్డు సభ్యులు పెంటయ్యా, శ్రీలత విష్ణు, కమలమ్మ, బాలరాజు, కుమార్, రవీందర్ రెడ్డి, వినోద్, రాములు, సత్తి రెడ్డి, నర్సింగ్ రావు, నరసింహ, శేఖర్ , మల్లేష్, అశోక్, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, యువకులు, మహిళలు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# గాంధీనగర్ గురుకులంలో ర్యాగింగ్

## జూనియర్లను చితకబాదిన సీనియర్లు



**కారేపల్లి:** ఖమ్మం జిల్లా సింగరేణి కారేపల్లి మండల పరిధిలోని గాంధీ పురంలో గల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాలలలో శనివారం అర్ధరాత్రి ర్యాగింగ్ కలకలం రేపింది. ఆ పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులను ఒంటిమీద బట్టలు ఊడదీసి చితకబాదారు. స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. అయితే వాలీ బాల్, ఖోఖోలో ఇంటర్మీడియట్, కబడ్డీ లలో పదవ తరగతి విద్యార్థులు గెలుపొందారు. స్వతంత్రదినోత్సవ వేడుకలలో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు ఆగస్టు 15న ఉపాధ్యాయులు బహుమతులను ప్రదానోత్సవం చేశారు.అనంతరం పదవ తరగతి విద్యార్థులు కబడ్డీలో గెలుపొందిన ఆనందంతో సెలబ్రేషన్స్ చేసుకున్నారు. అదంతా చూసి తట్టుకోలేని ఇంటర్మీడియట్ విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులను అర్ధరాత్రి గదిలోకి తీసుకువెళ్లి ర్యాగింగ్ చేసి చితకబాదారు. భయాందోళనకు గురైన 10వ తరగతి విద్యార్థులు స్టడీ అవర్ లో ఉన్న నైట్ డ్యూటీ ఉపాధ్యాయుడికి సమాచారం ఇచ్చారు. అంతటితో ఆగని ఇంటర్మీడియట్ విద్యార్థులు పదో తరగతి స్టూడెంట్స్ ని పరిగెత్తించి మరీ కొట్టారు. రాత్రంతా రైల్వే స్టేషన్, సమీప అటవీ ప్రాంతంలో ఉన్న 10వ తరగతి విద్యార్థులు తెల్లవారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి వివరించారు. దీంతో అక్కడికి చేరుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న కారేపల్లి పోలీసులు పాంశాలకు చేరుకొని విచారణ చేపట్టారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# కేసీఆర్ పాలనకు మీ పిల్లలే రిపోర్టు

## కార్డు ఇస్తున్నారు బండి సంజయ్

**హైదరాబాద్:** బీఆర్ఎస్, మాజీ మంత్రి కేటీఆర్పై కేంద్రమంత్రి బండి సంజయ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్లు తెలంగాణను పాలించిందని... కానీ ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత, అకస్మాత్తుగా 'భారత్‌లో మంచి కాలేజీలు లేవు' అని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారు అని ప్రశ్నించారు. మంచి పాఠశాలలు, కాలేజీలు ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారు అని నిలదీశారు.

**విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎందుకొచ్చింది బండి సంజయ్**

ఈ మేరకు బండి సంజయ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కేసీఆర్ హయాంలో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఎందుకు వచ్చింది అని ప్రశ్నల వర్షం కురిపించారు. సరిపడా ఉపాధ్యాయులను ఎందుకు నియమించలేదు అని నిలదీశారు.




యూనివర్సిటీల్లో ఖాళీ పోస్టులు ఎందుకు పేరుకుపోయేలా చేశారు? అని అడిగారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్ని పేపర్ లీక్‌లు జరిగాయి? అని ప్రశ్నించారు.

**మీ సొంత పిల్లలే ఇప్పుడు సమస్యలను ఎత్తి చూపుతున్నారు..**

కాలేజీలకు నిధులు ఎందుకు ఇవ్వలేదు?, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సకాలంలో ఎందుకు చెల్లించలేకపోయారు? అని బండి సంజయ్ ప్రశ్నించారు. 'అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమాల్లో పాల్గొన్న యూనివర్సిటీ విద్యార్థులకు కనీస గౌరవం అయినా ఇచ్చారా. బీఆర్ఎస్ పాలనకు ఇప్పుడు కేసీఆర్ కుటుంబం నుంచే రిపోర్ట్ కార్డు వస్తోంది. మొదట ఆయన మనవడు పాఠశాలలు బాగోలేవని చెబుతున్నాడు. ఇప్పుడు ఆయన మనవరాలు కాలేజీలు కూడా బాగోలేవని చెబుతోంది. పదేళ్లు అధికారంలో ఉండి, మీరు పరిష్కరించలేకపోయిన సమస్యలను మీ సొంత పిల్లలే ఇప్పుడు ఎత్తిచూపుతున్నారు. మీ రాజకీయ ప్రత్యర్థుల పిల్లలు కాలేజీల్లో ఏం చేస్తున్నారో గమనించడం, మా ఫోన్లను ట్యాప్ చేయడంపై దృష్టి పెట్టడం బదులు, మీ సొంత పిల్లలు చెబుతున్న విషయాలను మీరు వినాల్సింది. ఇక మరో అద్భుతమైన మాట: భారత్ కంటే శ్రీలంక గొప్పదట!. లంకను చూసి భారత్ కంటే గొప్పదని చెప్పేది రావణాసురుడే. రామభక్తులు ఎప్పటికీ తమ మాతృభూమి గురించి ఇంత అవమానకరంగా మాట్లాడరు' అని బండి సంజయ్ అన్నారు.

# పోటెత్తిన భక్తులు శ్రీశైలంలో విరామ

## బ్రేక్ దర్శనాలు నిలుపుదల



**శ్రీశైలం:** శ్రీశైలానికి భక్తులుపోటెత్తారు. వారాంతపు సెలవులు రావడంతో స్వామి వారిని దర్శించుకునేందుకు భారీ తరలి వచ్చారు. భక్తుల రద్దీ కారణంగా అధికారులు ఆదివారం విరామ బ్రేక్ దర్శనాలు నిలుపుదల చేశారు. సిఫారసు లేఖలతో వచ్చే వారికి కూడా శ్రీ స్వామి అమ్మవారి అలంకార దర్శనం మాత్రమే అనుమతిస్తున్నారు. ఇప్పటికే మనమిత్ర,వాట్సాప్ ఆన్లైన్లో,స్పర్శ దర్శనం టికెట్లు పొందిన వారికి నిర్దిష్ట వేళల్లో స్పర్శ దర్శనానికి అనుమతినిస్తున్నారు.క్యూలైన్లో సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా చూసేందుకే స్పర్శ దర్శనం రద్దు చేస్త కీలక నిర్ణయం తీసుకున్న దేవస్థానం చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు,ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. అలాగే భక్తుల రద్దీ దృష్ట్యా శని,ఆది, సోమవారాలలో ఆర్జిత అభిషేకా లు,కుంకుమార్చనలు నిలుపుదల చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు 4 గంటల సమయం పడుతుంది. కాగా, శ్రీశైలంమల్లికార్జున స్వామి వారి ఆలయానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు.దీంతో ఆలయానికి వెళ్లే ఘాట్ రోడ్డులో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# పెట్రోల్ డీజిల్‌తో నడుస్తున్న ఆటో రిక్షాలను

## ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చుకునే చాన్స్



**హైదరాబాద్:** హైదరాబాద్ నగరాన్ని స్వచ్ఛమైన, సుస్థిరమైన, పర్యావరణహిత ప్రజా రవాణా నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్--2047కు అనుగుణంగా 'తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ మార్పిడి పథకం--2026' రూపకల్పనకు ఇటీవల రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు.తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ప్రాంతంలో ప్రస్తుతం పెట్రోల్, డీజిల్‌తో నడుస్తున్న ఆటో రిక్షాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడం లేదా కొత్త ఎలక్ట్రిక్ ఆటో రిక్షాలతో భర్తీ చేయడం ద్వారా పట్టణ ప్రజా రవాణాను నెట్-జీరో కార్బన్ ఉద్గారాల దిశగా తీసుకెళ్లడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.పట్టణ ప్రాంతాల్లో ప్రయాణికులకు చివరి మైలు రవాణాలో ఆటో రిక్షాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అయితే పెట్రోల్, డీజిల్ వాహనాల వినియోగం కారణంగా వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం పెరగడంతో పాటు ఇంధన ధరల పెరుగుదల ఆటో డ్రైవర్లపై ఆర్థిక భారాన్ని పెంచుతోందని పేర్కొన్నారు.ఈ సమస్యలకు పరిష్కారంగా ప్రాంతంలోని అర్హత కలిగిన అన్ని ఆటో రిక్షాలను దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు ప్రభుత్వం సమగ్ర పథకాన్ని రూపొందిస్తోందని మంత్రి వెల్లడించారు.

18,766 ఆటోలు పథకం పరిధిలోకి రవాణా శాఖ అధికారిక డేటాబేస్ ప్రకారం జఖ=జు ప్రాంతంలో చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్‌తో క్రియాశీలంగా ఉన్న 18,766 అర్హత కలిగిన ఆటో రిక్షాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. డీజిల్ ఆటోలు -- 11,254- పెట్రోల్ ఆటోలు -- 7,512 -- మొత్తం అర్హత కలిగిన ఆటోలు -- 18,766. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి తన అవసరానికి అనుగుణంగా రెండు మార్గాల్లో ఒకదాన్ని ఎంచుకునే అవకాశం ఉంటుందని మంత్రి వివరించారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో

## ఫేక్ టికెట్ బుల్లెట్ల కలకలం




**రంగారెడ్డి జిల్లా:** శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో వరుస ఘటనలు కలకలం రేపాయి. సౌదీ అరేబియాలోని జడ్డా వెళ్లాల్సిన ఓ ప్రయాణికుడి వద్ద నకిలీ టికెట్‌ను అధికారులు గుర్తించారు. అనుమానం రావడంతో తనిఖీలు నిర్వహించగా టికెట్ నకిలీదిగా తేలింది. దీంతో సదరు ప్రయాణికుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరోవైపు ఢిల్లీ వెళ్లేందుకు ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడి వద్ద బుల్లెట్లు లభించడం సంచలనంగా మారింది.తనిఖీల్లో భాగంగా సీఐఎస్ఎఫ్ అధికారులు బుల్లెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇరువురు ప్రయాణికులను అదుపులోకి తీసుకున్న అధికారులు ఈ రెండు ఘటనలపై దర్యాప్తు చేపట్టారు. నకిలీ టికెట్ ఎక్కడి నుంచి వచ్చింది, బుల్లెట్లు ప్రయాణికుడి వద్దకు ఎలా వచ్చాయి అనే కోణాల్లో విచారణ కొనసాగుతోంది. ఘటనలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారుల దర్యాప్తులో వెల్లడి కానున్నాయి.

# హైదరాబాద్‌లో రెచ్చిపోయిన చైన్‌స్నాచర్లు



**హైదరాబాద్:** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్మాపూర్ గ్రామంలో చైన్‌స్నాచర్లు రెచ్చిపోయారు. ఆదివారం ఉదయం రహదారిపై ఒంటరిగా నడుచుకు వెళ్తున్న జక్కుల సుజాత (58) మహిళ మెడలోని బంగారపు గొలుసును దుండగులు లాక్కొని పరారయ్యారు. దీంతో బాధితురాలు బిగ్గరగా కేకలు వేయడంతో.. స్థానికులు అక్కడికి చేరుకున్నారు. వారి సహాయంతో డయల్ 100కి ఆమె కాల్ చేసింది. మేడ్చల్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు.పల్సర్ బైక్‌పై హెల్మెట్లు ధరించిన ఇద్దరు వ్యక్తులు తన మెడలోని గొలుసు లాక్కుని వెళ్లారని పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేసింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చైన్‌స్నాచింగ్ జరిగిన పరిసర ప్రాంతంలోని సీసీ టీవీ కెమెరాలను పోలీసులు జల్లెడ పడుతున్నారు. చైన్‌స్నాచింగ్‌కు ఉపయోగించిన పల్సర్ బైక్ నెంబర్‌ను సీసీ టీవీ కెమెరా ద్వారా గుర్తించారు.

చైన్ స్నాచర్ల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# బీఆర్ఎస్ నాయకులపై అనుచిత

## వ్యాఖ్యలు సహించం కాంగ్రెస్‌కు హెచ్చరిక



**గుండుమాల్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. నారాయణపేట్ జిల్లా గుండుమాల్ మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కొండాస్‌పేట్ కాంగ్రెస్ నాయకుల అసత్య ప్రచారాలు ఎవరూ కూడా నమ్మడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన నమస్తే తెలంగాణ పత్రికపై కొందరు కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

నిజాలను ప్రజల ముందుకు తీసుకు వచ్చిన విషయాన్ని జీర్ణించుకోలేక విష్రప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వీరారం తిరుపతి, మల్లేష్ యాద్ వ్, విజయ్, షహీద్, బాలప్ప, దంతే అంజి, వేపూర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో అరాచకాలకు మంత్రి


## తుమ్మల ప్రోత్సాహం మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం :** నియోజకవర్గంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అరాచకాలను ప్రోత్సహిస్తున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. గతంలో తనపై 'కాశీ ం రజ్వీ' అంటూ తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తులు ప్రస్తుతం మంత్రి తుమ్మల నాగేశ్వ రరావుతో పాటు ఆయన కుమారుడి వెంట ఉంటూ ఇసుక, మట్టి, భూ అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.ఖమ్మం నగర ఖానాపురం హవేలి పరిధి బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పువ్వా డ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఖమ్మం అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. ఖమ్మం అభివృద్ధికి తుమ్మల నాగేశ్వరరావు చెప్పుకునే విధంగా ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నడూ 'జై తెలంగాణ' అనని తుమ్మలను కేసీఆర్ మంత్రిని చేశారని ఆయన చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు.

తాను ఖమ్మం నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని స్పష్టం చేశారు. పాత కాంగ్రెస్ కంటే కొసరు కొత్త కాంగ్రెస్ నాయకులే ఎక్కువ హడావుడి చేస్తున్నారని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతా లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆరోపించారు. నిర్మాణం పూర్తయిన ఏడాదికే కాలువ సీసీ లైనింగ్ కూలిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ప్రజాధనంతో చేపట్టిన ఇలాంటి భారీ ప్రాజెక్టుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.మున్నేరుపై తీగల వంతెన, రక్షణ గోడలు, ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణాలకు కేసీఆర్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పువ్వాడ తెలిపారు. ఖమ్మం బస్‌స్టాండ్‌ను గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మిస్తే, దానిపై అనేకమంది విమర్శలు చేశారని అన్నారు. గోళ్లపాడు చానల్‌ను సుందరంగా తీర్చిదిద్దింది కూడా కేసీఆర్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ రద్దుకు కాంగ్రెస్ కుట్ర

## రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు సిద్ధంకండి




పేదింటి ఆడబిడ్డల పెళ్లికి ఆర్థిక భరోసా కల్పిస్తూ కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల రద్దుకు కాంగ్రెస్ చేస్తున్న కుట్రను అడ్డుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. హైకోర్టు తీర్పు సాకుతో పేదింటి ఆడబిడ్డల భరోసాను ఎత్తివేసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతోందని కేటీఆర్ ఆరోపించారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, ఆందోళనను చేపట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు తెలియజేశారు.కల్యాణ లక్ష్మి అంశంలో హైకోర్టులో కౌంటర్ వేయకుండా కాంగ్రెస్ కుట్ర చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, మంత్రుల అవినీతి అంశాల్లో కోట్లాది రూపాయలు చెల్లించి ప్రైవేటు లాయర్లను పెట్టుకునే ప్రభుత్వం.. పేదలు లబ్ది పొందే ఈ పథకం విషయంలో ఎందుకు కౌంటర్ వెయ్యలేదు అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ ఆడబిడ్డలు, వారి కుటుంబాల తరఫున బీఆర్ఎస్ కాంగ్రెస్ నిలదీస్తుంది అని ఈ సందర్భంగా వెల్లడించారు. ఆడబిడ్డలు తులం బంగారం అడుగుతున్నందుకే పూర్తిగా కల్యాణ లక్ష్మిని ఎత్తగొట్టే కుట్రకు రేవంత్ సర్కార్ తెరతీసిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ తీరును ఖండిస్తూ సోమవారం రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ, మం డల కేంద్రాల్లో నిరసనలు చేపట్టాలని పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర జనరల్ బాడీ సభ్యులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో పిలుపునిచ్చారు కేటీఆర్.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే పేద కుటుంబాల్లో ఆడబిడ్డ పెళ్లి ఎంతటి ఆర్థిక భారమో గుర్తించిన కేసీఆర్ 2014 అక్టోబర్ 2న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించారని కేటీఆర్ గుర్తు చేశారు. రూ. 51 వేల ఆర్థిక సహాయంతో ప్రారంభమైన ఈ పథకాన్ని దశలవారీగా రూ.75,116కు, అనంతరం రూ.1,00,116కు పెంచారని ఆయన తెలిపారు. కేసీఆర్ హయాంలో సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందిందని కేటీఆర్ వెల్లడించారు.

# ప్రభుత్వ హాస్టళ్ల డెవలప్‌మెంట్‌కు దాతలు

## ముందుకు రావాలి పెమ్మసాని చంద్రశేఖర్



**గుంటూరుజిల్లా :** ప్రభుత్వ హాస్టళ్ల డెవలప్‌మెంట్‌కు దాతలు ముందుకు రావాలని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లాలో పౌర గ్రంథాలయ శాఖ నూతన భవన నిర్మాణ అవగాహన ఒప్పంద కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే నసీర్, జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడారు. 1915 లో బ్రిటీష్ వారు కమ్యూనిటీ హాల్‌ను స్టేట్ లైబ్రరీగా మార్చారని ప్రస్తావించారు.లక్షలాది మందికి ఈ లైబ్రరీ సేవలు అందిస్తుందని చెప్పుకొచ్చారు. అయితే ప్రస్తుతం భవనం కూలే పరిస్థితి వచ్చిందని తెలిపారు. అందుకే ఈ బిల్డింగ్ నిర్మాణం చేసేందుకు చల్లా రాజేంద్రప్రసాద్ ముందుకు వచ్చారని అన్నారు. ఆయన వరల్డ్ బెస్ట్ కాఫీ లేబుల్స్ డెవలప్ చేసి ప్రజలకు కాంటినెంటల్ కాఫీని అందిస్తున్నారని వెల్లడించారు. పేద వారు కూర్చుని చదువు కునే విధంగా దాదాపు రూ.20కోట్ల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. అందుకే రాజేంద్రప్రసాద్‌తో స్టేట్ లైబ్రరీ బిల్డింగ్ నిర్మాణానికి ఎంవోయూ చేయిస్తున్నామని చెప్పారు. ఈ జీ ప్లస్ టూ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ ప్రారంభానికి మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# ప్రతిపక్షంలో ఉండాల్సిన వైసీపీ

## అసెంబ్లీకి ఎందుకెళ్లట్లేదు రఘువీరారెడ్డి

**కర్నూలు ఆగస్టు :** ఏపీ అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గా వెళ్లాలని, సభకు వెళ్లకపోవడం సరికాదని సీడబ్ల్యూసీ సభ్యులు, మాజీమంత్రి రఘు వీరారెడ్డి పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని కిసాన్ ఘాట్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి 106వ జయంతిని ఈరోజు (ఆదివారం) నిర్వహించారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డికి రఘువీరారెడ్డి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘు వీరారెడ్డి మాట్లాడారు. జగన్ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లాలని.. ఎల్‌నినోపై చర్చించాలని సూచించారు. ప్రతిపక్షంలో ఉండాల్సిన వైసీపీ అసెంబ్లీకి ఎందుకెళ్లట్లేదని ప్రశ్నించారు.

**ఎల్‌నినోపై అసెంబ్లీలో చర్చించాలి..**

ఏపీలో జగన్ ఐదేళ్లు పాలన చేశారని.. అసెంబ్లీకి వెళ్లి ఎల్‌నినోపై సలహాలు ఇవ్వొచ్చు కదా అని రఘువీరారెడ్డి నిలదీశారు. ఎల్‌నినో వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఈ విషయంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సభలో కీలక నిర్ణయాలు తీసుకుని కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులను ఆదుకోవాలని కోరారు. మేధో నక్సల్స్ అన్న మాటను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**శ్రీశైలం ప్రాజెక్టులో వెంటనే విద్యుత్ ఉత్పత్తి నిలిపి వేయాలి..**

శ్రీశైలం ప్రాజెక్టులో వెంటనే విద్యుత్ ఉత్పత్తి నిలిపి వేయాలని రఘువీరారెడ్డి కోరారు. ఎందు కంటే ఎగువ నుంచి వరద రాకపోతే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని తెలిపారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా కృష్ణా జలాల వినియోగంపై తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులు చర్చిస్తే..

జలవివాదాలు తలెత్తవని అన్నారు. ఎల్‌నినో గండం నుంచి రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని రఘు వీరారెడ్డి సూచించారు.



### రేపటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు.. సభకు రావాలని వైసీపీ ఎమ్మెల్యేలకు స్పీకర్ పిలుపు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. నాలుగురోజుల పాటు జరుగను న్న అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలకు అధికారు లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కూటమికి చెందిన టీడీప , జనసేన , బీజేపీమంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశానికి రానుం డగా వైసీపీ పార్టీ ఎలాంటి నిర్ణయం ఇంకా తీసుకోలేదు. ఈ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరోసారి వైసీపీ ఎమ్మెల్యేలకు సూచించారు. జగన్ అసెంబ్లీకి వస్తే డీఎస్సీతో సహా పలు అంశాలపై మంత్రులతో సమాధానాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని వెల్లడించారు. అర్హత లేకుండా ప్రతిపక్ష హోదా ఇవ్వలేనని స్పష్టం చేశారు.

# ప్రియాంక కేసు దర్యాప్తు అధికారిగా

## పాటిల్ దేవరాజ్ నియామకం




**రాజమండ్రి:** మద్యం మత్తులో యువకులు కారు ఢీ కొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడి మరణించిన వైద్య విద్యార్థి ప్రియాంక కేసు దర్యాప్తు అధికారిగా పాటిల్ దేవరాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా అడిషనల్ ఎస్పీగా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. ఈ కేసులో ఆయనకు సహకరించాలని రాజమండ్రి సౌత్ జోన్ డీఎస్పీ శివ ప్రియ, ప్రకాష్ నగర్ పోలీస్ సీఐ బాజీలాల్‌లను ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ కేసు దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి.. నిందితులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని ఆ ఆదేశాల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. మత్తులో కారు నడిపి.. స్కూటీని పలుమార్లు ఢీ కొట్టారు. ఈ ఘటనలో వాహనంపై ఉన్న పీజీ విద్య?ర్థిని ప్రియాంక కింద పడిపోయింది. ఆమెను కారుతో ఢీ కొట్టారు. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి.. ఈ ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి అరెస్ట్ చేశారు. అయితే ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రియాంక పరిస్థితి విషమంగా మారింది. దీంతో మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌కు ఆమెను తరలించారు. నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆగస్టు 9వ తేదీన మరణించింది.

ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ నేపథ్యంలో ఈ ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది.

# చిత్తూరు జిల్లాలో ఏనుగుల బీభత్సం

## వరి టమాటా పంటల ధ్వంసం

**చిత్తూరు జిల్లా :** చిత్తూరు జిల్లాలోని పలమనేరు మండలం టీఎస్ అగ్రహారంలో ఏనుగుల గుంపు హల్‌చల్ చేశాయి. గ్రామంలోని పంట పొలాల్లోకి ప్రవేశించిన ఏనుగులు వరి, టమాటా పంటలను తొక్కి నాశనం చేశాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంట పొలాల్లోకి వచ్చిన ఏనుగులు బోరు పైపులను సైతం ధ్వంసం చేయడంతో సాగునీటి సౌకర్యానికి కూడా నష్టం వాటిల్లిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలను కాపాడుకునేందుకు రైతులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయిన ఏనుగుల గుంపు పంట పొలాల నుంచి వెళ్లడం లేదని అన్నదాతలు చెబుతున్నారు.ఏనుగులను పొలాల్లోకి రాని వ్వకుండా కట్టడి చేయడంలో అటవీ శాఖ అధికారులు విఫలమవుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. బాణసంచా, టపాకాయలు పేల్చి ఏనుగులను తరిమేందుకు ప్రయ త్నించినా అవి బెదరడం లేదని వాపోతున్నారు.



ఏనుగుల దాడులతో పంటలు, బోరు పైపులు ధ్వంసమై తీవ్రంగా నష్టపోయామని.. తమను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఏనుగుల సంచా రాన్ని అరికట్టేందుకు శాశ్వత పరిష్కారంగా సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అన్న దాతలు కోరుతున్నారు

# అలిపిరి నడక మార్గంలో భక్తుడి ధూమపానం

## కఠిన చర్యలు తీసుకుంటామన్న టీటీడీ



**తిరుమల:** తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే అలిపిరి నడకమార్గంలో ఓ భక్తుడు ధూమపానం చేయడం తీవ్ర వివాదాస్పదమైంది. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ చర్యను తిరుమల తిరుపతి దేవస్థానం (టిటి) తీవ్రంగా పరిగణించింది. నిబంధనలను ఉల్లంఘించిన సదరు భక్తుడిపై పోలీసులకు ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టంచేసింది. అంతేగాక తనిఖీల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సెక్యూరిటీ సిబ్బందిపై కూడా క్రమశిక్షణా చర్యలు చేపట్టనున్నట్లు ప్రకటించింది.వివరాల్లోకి వెళ్తే.. అలిపిరి మెట్ల మార్గంలో ఓ వ్యక్తి ధూమపానం చేస్తున్న విషయం టీటీడీ దృష్టికి వచ్చింది. తిరుమల క్షేత్ర పవిత్రతను కాపాడేందుకు ఇక్కడ మద్యపానం, ధూమపానం, మాంసాహారం, మత్తుపదార్థాల వినియోగంపై పూర్తి నిషేధం అమలులో ఉంది. ఈ నిబంధనలు అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాలతోపాటు టీటీడీ పరిధిలోని అన్ని ప్రాంతాలకు వర్తిస్తాయి. ఈ విషయం తెలిసినప్పటికీ సదరు వ్యక్తి నిబంధనలను అతిక్రమించి పవిత్రమైన నడకమార్గంలో ధూమపానం చేయడం హేయమైన చర్య అని టీటీడీ వ్యాఖ్యానించింది.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరిస్తామని టీటీడీ హెచ్చరించింది. క్షేత్ర పవిత్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భక్తులందరూ టీటీడీ నిబంధనలను తప్పనిసరిగా పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేసింది. ప్రవేశ మార్గాల వద్ద తనిఖీలను మరింత కట్టుదిట్టం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# జాతీయజెండాను ఎగురవేసేందుకు

## కూడా జగన్‌కు తీరిక లేదాఎంపీ కలిశెట్టి

**అమరావతి :** వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు జాతీయ జెండాను ఎగురవేసేందుకు కూడా తీరిక లేదని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు విమర్శించారు. ఆదివారం ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

దేశమంతా 80వ స్వాంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకుంటే జగన్ మాత్రం జెండాను ఎగురవేయడానికి బద్ధకించారని ఆరోపించారు. ఆస్పత్రి బెడ్‌పై ఉన్న సీతారావమ్మ అనే వృద్ధురాలు జెండా పట్టుకుని దేశభక్తిని చాటారు. ఆమెను చూసి జగన్ సిగ్గుపడాలి. దేశంపై జగన్‌కు ఉన్న చిత్తశుద్ధికి జెండా ఎగురవేయక పోవడమే నిదర్శనమని దుయ్యబట్టారు.జగన్‌కు జెండా అంటే ఎంత గౌరవమో ఈ సంఘటన చూస్తే తెలుస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ జెండాను ఎగురవేయడం కంటే తప్పులు చేసి జైల్లో ఉన్న రౌడీలు, గంజాయి బ్యాచ్‌ను పరామర్శించేందుకు జగన్‌కు తీరిక ఉంటుందని విమర్శించారు. జగన్ రాజకీయాలకు అనర్హుడని పేర్కొన్నారు.



# విజయవాడలో విషాదం కృష్ణా నదిలో ఈతకు

## వెళ్లి ముగ్గురు యువకులు దుర్మరణం



**విజయవాడ:** ఏపీలోని విజయవాడ నగరంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కృష్ణా నదిలో సరదాగా ఈతకు వెళ్లిన ముగ్గురు యువకులు నీట మునిగి దుర్మరణం పాలయ్యారు. ఈ ప్రమాదం కృష్ణలంక మెట్ల బజారు సమీపంలోని పద్మావతి ఘాట్ దగ్గర జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ముగ్గురు యువకులు శనివారం రాత్రి పద్మావతి ఘాట్ వద్ద నదిలో ఈతకొట్టేం దుకు నీటిలోకి దిగారు. అయితే ప్రవాహ వేగాన్ని, నీటి లోతును అంచనా వేయలేక వారు గల్లంతయ్యారు.స్థానికుల సమాచారంతో పోలీసులు, విపత్తు నిర్వహణ సిబ్బంది తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కొద్దిసేపటికే గాలింపు బృందాలు ముగ్గురి మృతదేహాలను వెలికి తీశాయి. మృతులను గడ్డం జాషువా (17), వీసం గౌతమ్ (18), తిగుళ్ల తేజ (18) గా గుర్తించారు. మృతులంతా తక్కువ వయసు వారే కావడంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకు న్నాయి. పోలీసులు మృతదేహాలను పోస్టుమా ర్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతులు ఏ ప్రాంతానికి చెందిన వారనే విషయంపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# శ్రీకాళహస్తిలో పోలీసుల కార్డన్ సెర్చ్

## పలు వాహనాలు సీజ్




**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాళహస్తి పట్టణంఎన్టీఆర్ నగర్, కొండమిట్ట ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్, ఇతర అవసరమైన పత్రాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నరసింహమూర్తి మాట్లాడుతూ.. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి సేవించి భవిష్యత్తును పాడుచేసుకోవద్దని సూచించారు. పిల్లల కదలికలను పేరెంట్స్ గమనిస్తూ ఉండాలన్నారే అలాగే మహిళల భద్రతపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలపై ఎలాంటి వేధింపులు, అఘాయిత్యాలు జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా 1091, 1972, 112, 100, 181 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. ఇకపైకూడా ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. తనిఖీలకు ప్రజలు సహకరించాలని కోరారు. కొత్తవారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో సీఐలు వెంకటేష్, నాగరాజు, ఇబ్రహీం,లక్ష్మి నారాయణ,ఎస్ఐ లు, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటుకు నోటు పితామహుడే చంద్రబాబు

## మహిళలకు నీతులు చెప్పడం సిగ్గుచేటు ఆర్కే రోజా ఫైర్



రాజకీయాల్లో 'ఓటుకు నోటు' సంస్కృతికి పితామహుడు చంద్రబాబు నాయుడే అని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా విమర్శించారు. అలాంటి వ్యక్తి.. ఇప్పుడు మహిళలు డబ్బులు తీసుకుని ఓట్లు వేస్తున్నారంటూ వారికి నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని తీవ్రంగా మండిపడ్డారు. డబ్బుతో రాజకీయాలు నడిపిన చరిత్ర ఉన్న వ్యక్తి.. మహిళలను డబ్బుకు అమ్ముడుపోయేవారిగా చిత్రీకరించడం సిగ్గుచేటని ఆమె విమర్శించారు. చంద్రబాబు మహిళలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

నగరిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మీడియాతో మాట్లాడిన రోజా.. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహి ళలను తన నివాసానికి పిలిచి భోజనం పెట్టిన అనంతరం వారిని అవమానించేలా చంద్రబాబు మాట్లాడారని ఆరోపించారు. ఎన్నికల్లో మహిళలు ఓటుకు రూ.2 వేలు తీసుకున్నారని, అలాంటి వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు కోల్పోయారన్నట్టుగా ఆయన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. "మీరు రూ.2,000 ఓటుకు తీసుకుంటే.. ఆ తీసుకున్న వ్యక్తి రూ.2 లక్షలు సంపాదిం చాలనుకుంటాడు.. మీకు ఎలా మంచి చేయగలుగుతాడు" అంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై రోజా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళలను ఎవరు ఏది ఇస్తే అది తీసుకునే వారిలా మాట్లాడటం వారి ఆత్మగౌరవాన్ని అవమానించడమేనన్నారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు నుంచి 'ఓటుకు నోటు' వరకు..చంద్రబాబు తన రాజకీయ చరిత్రను గుర్తు చేసుకున్న తర్వాతే మహిళలకు నీతులు చెప్పాలని రోజా అన్నారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన సమయంలో ఎమ్మెల్యేలను తన వైపు తిప్పుకోవడానికి డబ్బును ఉపయోగించారని ఆమె ఆరోపించారు. ఆ తర్వాత తెలంగాణలో ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నంలో చోటు చేసుకున్న 'ఓటుకు నోటు' వ్యవహారంలో చంద్రబాబు ఆడియో, వీడియోలతో సహా దొరికిపోయారని రోజా విమర్శించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..